**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.01-06-2017.**

## ఎవరెస్టును అధిరోహించిన యువతీ యువకులను అభినందించిన నగర పోలీస్ కమీషనర్

ఈ రోజు అనగా ది.01.06.2017న తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన ఎవరెస్టును అధిరోహించిన సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ మరియు యువజన సంక్షేమ సర్వీస్‌లలోని విద్యార్థుల అభినందన సభకు విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐ.పి.యస్ గారు హాజరయ్యి వారిని పూలమాల మరియు శాలువాలతో సత్కరించి అభినందించారు.

ఈ సందర్బంగా నగర పోలీస్ కమీషనర్ గారు మాట్లాడుతూ.... విద్యార్థులు సాధించిన ఘనత ఎంతో స్పూర్తిదాయకం, క్రొత్త ఆంధ్ర రాష్ట్రానికి గర్వకారణం అని అన్నారు. ప్రపంచంలోనే ఇంత మంది విద్యార్థులు విజయవంతంగా మౌంట్ ఎవరెస్టును అధిరోహించడం మొట్టమొదటి సారి అని చెప్పారు. మౌంట్ ఎవరెస్టును అధిరోహించిన విద్యార్థినులను చూపిస్తూ మనస్సులో సంకల్పం అనేది ఉంటే మహిళలు కూడా మగవారికి ధీటుగా సాహసాలు చేయవచ్చు అని నిరూపించారు. ఈ విజయం సాధించిన విద్యార్థులు బారతదేశంలో కొన్ని కొన్ని పెద్ద నగరాలను చూడలేదు, కాని ప్రపంచం గర్వించదగ్గ మౌంట్ ఎవరెస్టును అతితక్కువ కాలంలో అధిరోహించి ప్రపంచానికే స్పూర్తిదాయకంగా నిలిచారు.

మనస్సులో సంకల్పం ఉంటే ఎటువంటి క్లిష్ఠతరమైన కార్యాన్నైనా సాధించవచ్చని విద్యార్థులు నిరూపించారన్నారు. విద్యార్థులు ఈ ఘనతను సాధించడానికి కృషిచేసిన ప్రతి ఒక్కరిని నగర పోలీస్ కమీషనర్ శ్రీ గౌతం సవాంగ్ ఐ.పి.యస్ గారు అభినందించారు. విద్యార్థులకు పూలమాలలు మరియు శాలువాలతో సత్కరించి అభినందించారు.

---xx---